


# ఈకాలం
వార్త
THE HONEST TELUGU DAILY




శనివారం 09- 05 - 2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :195 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల

## బెంగాల్‌లో తొలి భాజపా సీఎంగా
# సువేందు అధికారి



భాజపా శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికయ్యారు. కోల్‌కతాలో అమిత్‌షా సమక్షంలో భాజపా శాసనసభాపక్ష సమావేశం జరిగింది. సమావేశం అనంతరం సువేందును బెంగాల్ కొత్త ముఖ్యమంత్రిగా అమిత్ షా ప్రకటించారు. రేపు బెంగాల్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్నట్లు తెలుస్తోంది. ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్‌షా, ఇతర కేంద్ర మంత్రులు హాజరయ్యే అవకాశం ఉంది.

**కౌన్సిలర్ స్థాయి నుంచి..**

సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపుర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006–09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయీ (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. పేజి 2లో ▶

## దక్షిణ మెజార్టీ..
# విజయ్ 'సర్కార్' లైన్ క్లియర్..!



మిగతాది 2లో

- తమిళనాట గత మూడురోజులుగా సాగుతున్న రాజకీయ అనిశ్చితికి ఎట్టకేలకు తెరపడినట్లే కన్పిస్తోంది
- ప్రభుత్వ ఏర్పాటు కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తోన్న టీవీకే అధినేత విజయ్ .. చిన్న పార్టీలతో విస్తృతంగా సంప్రదింపులు జరిపారు
- ఈ క్రమంలోనే టీవీకే కు మద్దతిచ్చేందుకు వామపక్షాలతో పాటు, వీసీకే సమ్మతించాయి.

# హంటావైరస్..
## భారత్‌కు తక్షణ ముప్పు లేదు - NIV



మిగతాది 2లో

ముఖ్యంగా నౌకా సిబ్బందిలో ఇద్దరు భారతీయులు ఉండటం మరింత ఆందోళనకు కారణమవుతోంది.

## బెంగాల్ రాజకీయాల్లో
# బిజెపి శకం

- రాష్ట్ర సిఎంగా సువేందు అధికారి
- శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ
- నేడు సిఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం
- ప్రధాని మోడీ, అమిత్ షా, తదితర దిగ్గజాల హాజరు



మిగతాది 2లో



## మైనార్టీల సంక్షేమం,
# అభివృద్ధి మా బాధ్యత



**పాత ఆటోలను రెట్రో ఫిట్టింగ్‌తో ఎలక్ట్రిక్‌గా మారుస్తాం**

**సర్ కుట్రలను మనమంతా కలసికట్టుగా ఎదుర్కోవాలి**
**హజ్ యాత్రికుల బస్సులకు సిఎం రేవంత్ పచ్చజెండా**

తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాంపల్లిలో హజ్ యాత్రికుల బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. మైనారిటీల వాటాను వారికి అందించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయబోదని హామీ ఇచ్చారు. గత ఏడాది హజ్ యాత్రకు వెళ్లిన సమయంలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది మృతి చెందిన ఘటనను సీఎం గుర్తు చేసుకున్నారు. ఆ విపత్కర సమయంలో ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించి, మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందించి ఆదుకుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వైట్ కాలర్ ఉద్యోగాల కంటే బ్లూ కాలర్ జాబ్స్‌కు డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. 2లో

## క్రెడిట్ చోరీకి వైకాపా బాగా అలవాటు పడిపోయింది:



విశాఖపట్నం: క్రెడిట్ చోరీకి వైకాపా బాగా అలవాటు పడిపోయిందని విశాఖ ఎంపీ శ్రీభరత్ విమర్శించారు. శుక్రవారం విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం వైకాపాకు ఇష్టం ఉండదు. రాష్ట్రాభివృద్ధికి అడ్డు పడుతూ ఆ పార్టీ కుట్రలు పన్నుతోంది. ఏ అభివృద్ధి జరిగినా గతంలో తామే చేసినట్లు నాటకమాడుతోంది. విశాఖకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. గూగుల్ సమీపంలోని స్థలాలనే మరికొన్ని సంస్థలు కోరుతున్నాయి. పేజి 2లో ▶

## లంచం తీసుకొని పట్టుబడ్డ తపాలా ఇన్‌స్పెక్టర్.. సినీ ఫక్కీలో అరెస్టు



వనపర్తి: ఉద్యోగుల నుంచి లంచం తీసుకుని పారిపోయిన వనపర్తి తపాలా శాఖ ఇన్‌స్పెక్టర్ గోపినాథ్‌ను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ఈ ఘటన గురువారం రాత్రి వనపర్తి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. సీబీఐ అధికారుల కథనం ప్రకారం... తపాలా సిబ్బంది గ్రామాల్లో అదనపు విధులు నిర్వహించారు. పేజి 2లో ▶

## ఆపదలో అండగా...
## సేవల్లో మిన్నగా రెడ్‌క్రాస్



అవసరంలో ఆదుకునే చేయి... రెడ్‌క్రాస్ సేవా స్ఫూర్తి
ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

సమాజంలో ఆపద సమయంలో ముందుండి సేవలు అందిస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్న సంస్థ రెడ్‌క్రాస్ అని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలబడటం, విపత్తుల సమయంలో సాయం అందించడం, రక్తదానం వంటి కార్యక్రమాల ద్వారా రెడ్‌క్రాస్ విశిష్ట సేవలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా మానవతా సేవలకు ప్రతీకగా నిలిచిన రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు విజయవాడలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. పేజి 2లో ▶

## నారాయణపూర్ జిల్లాలో మావోయిస్టుల డంప్ స్వాధీనం



చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలోని టోకే అడవుల్లో మావోయిస్టుల డంప్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. బీఎస్ఎఫ్, పోలీసు బలగాలు సంయుక్త ఆపరేషన్‌లో పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. వీటిలో 315 బోర్ రైఫిళ్లు, 12 బోర్ రైఫిళ్లు, బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లు, లైవ్ కాట్రిడ్జ్‌లు, భారీ పరిమాణంలో పేలుడు పదార్థాలు, డిటోనేటర్లు, ట్రిగ్గర్ మెకానిజమ్‌లు, వైర్లు, కమ్యూనికేషన్ పరికరాలు, ఇతర సామగ్రి ఉన్నాయి. మావోయిస్టులు భారీ దాడికి పాల్పడేందుకు సన్నాహాలు చేస్తున్నారని, దీనికోసం అడవిలో ఆయుధాలు, పేలుడు పదార్థాలను దాచిపెట్టారని భద్రతా దళాలు అనుమానిస్తున్నాయి. డంప్‌ను సకాలంలో కనుగొనడంతో మావోయిస్టుల కుట్రను బలగాలు భగ్నం చేశాయి.

# మూసీ ప్రాజెక్టు..
## తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు



మిగతాది 2లో

# తిమ్మాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం

- గ్రామ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు
- బాల వికాస ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామ నిర్మాణానికై సమావేశం



సిద్ధిపేట జిల్లాలోని. జగదేవపూర్ మండలం. తిమ్మాపూర్ గ్రామంలో 30 మంది ముఖ్య నాయకులతో ఆదర్శ గ్రామ నిర్మాణం పై సమావేశం ఏర్పాటు చేసారు. బాల వికాస గత 40 సంవత్సరాలుగా తెలంగాణలోనే కాక 8 పొరుగు రాష్ట్రాల్లోను పలు గ్రామాభివృద్ధి పథకాలను ప్రారంబించి వాటిని కొనసాగిస్తూ లక్షలాది మందికి లబ్దిని చేకూరుస్తుంది. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఒక్కరితో సాధ్యం కాదని, గ్రామ పౌరులందరూ ఒకే ఆశయం కొరకు పనిచేస్తే గ్రామంలో మార్పు సాధ్యం అవుతుందని సూచించారు. గ్రామాల్లో స్థిరమైన మార్పు కొరకు నాయకులంత కలిసి పనిచేయాలని ప్రజలను కలుపుకొని గ్రామాభి వృద్ధిని సాధించాలని, ఒక్కరుగా చేయలేనిది అందరు కలిస్తే సాద్యం అవుతుంది. గ్రామం ఆదర్శ గ్రామంగా మారాలంటే నాయకులంత ఐకమత్యంతో పార్టీలకు, కుల మత వర్గాలకు అతీతంగా కలిసి పనిచేయాలి. "గ్రామం మనది బాద్యత మనదే" అనే ఉద్దేశంతో ప్రజలలో అవగాహన పెంచుతూ చైతన్యం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆదర్శ గ్రామ నిర్మాణ పథకం మేనేజర్ మంజుల తెలియజేసారు. గ్రామ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ సంస్థ మా గ్రామాన్ని దత్తతు తీసుకున్నందుకు మాకు సంతోషంగా ఉందని, మా గ్రామం లోని ప్రతి వీదిలో నుండి ప్రజలు ఈ పథకం లో సంస్థ మా గ్రామాన్ని దత్తత బాగస్వాములు అయ్యే విదంగా చూసుకుంటామని తెలియజేసారు. గ్రామ పంచాయతి నుండి పూర్తి సహకారం అందిస్తామని, గ్రామ సభకు ప్రతి కుటుంబం కనీసం ఒక్కరైనా హాజరు కావడానికి ప్రయత్నం చేస్తామని. మా గ్రామంలో సంస్థ ద్వారా నిర్వహించే ప్రతి కార్యక్రమం లో ప్రజలను బాగాస్వాములను చేస్తామని. ప్రలందరినీ కలుపుకొని మార్పు దిశగా అడుగులు వేస్తామని తెలియజేసారు.ఉప సర్పంచ్ అక్కరాజు నాగరాజు మాట్లాడుతూ ఉపయోగించుకుంటామని అందరం కలిసి ఊరు కోసం పని చేయడానికి సిద్దం గా ఉన్నామని తెలియజేసారు. సంస్థ మా గ్రామానికి ఇచ్చిన అవకాశాన్ని ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామంలోని ముఖ్యమైన నాయకులు 15 మంది పంచాయతి సెక్రెటరీ, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటమే మా లక్ష్యం

- బాల వికాస ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామ నిర్మాణానికై గ్రామ నాయకులతో సమావేశం
- గ్రామ సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్.

సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండలం బిజి వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం రోజు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజలు, ముఖ్య నాయకులతో ఆదర్శ గ్రామ నిర్మాణం పై సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆదర్శ గ్రామానిర్మాణ పథకం మేనేజర్ మంజుల మాట్లాడుతూ బాల వికాస గత 40 సంవత్సరాలుగా తెలంగాణలోనే కాక 8 పొరుగు రాష్ట్రాల్లోను పలు గ్రామాభివృద్ధి పథకాలను ప్రారంబించి వాటిని కొనసాగిస్తూ లక్షలాది మందికి లబ్దిని చేకూరుస్తుందని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఒక్కరితో సాధ్యం కాదని, గ్రామ పౌరులందరూ ఒకే ఆశయం కొరకు పనిచేస్తే గ్రామంలో మార్పు సాధ్యం అవుతుందని, గ్రామాల్లో స్థిరమైన మార్పు కొరకు నాయకులంత కలిసి పనిచేయాలని ప్రజలను కలుపుకొని గ్రామాభి వృద్ధిని సాధించాలని, ఒక్కరుగా చేయలేనిది అందరు కలిస్తే సాద్యం అవుతుందన్నారు. గ్రామం ఆదర్శ గ్రామంగా మారాలంటే నాయకులంత ఐకమత్యంతో పార్టీలకు, కుల మత వర్గాలకు అతీతంగా కలిసి పనిచేయాలన్నారు. గ్రామం మనది బాధ్యత మనదే అనే ఉద్దేశంతో ప్రజలలో అవగాహన పెంచుతూ చైతన్యం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ సంస్థ మా గ్రామాన్ని దత్తత తీసుకున్నందుకు మాకు సంతోషంగా ఉందని, మా గ్రామం లోని ప్రతి వీదిలో నుండి ప్రజలు ఈ పథకం లో బాగస్వాములు అయ్యే విధంగా చూసుకుంటామని, గ్రామ పంచాయతి నుండి పూర్తి సహకారం అందిస్తామని, గ్రామ సభకు ప్రతి కుటుంబం కనీసం ఒక్కరైనా హాజరు కావడానికి ప్రయత్నం చేస్తామని, మా గ్రామంలో సంస్థ ద్వారా నిర్వహించే ప్రతి కార్యక్రమం లో ప్రజలను భాగాస్వాములను చేస్తామని, ప్రలందరినీ



కలుపుకొని మార్పు దిశగా అడుగులు వేస్తామన్నారు. ఈ సమావేశంలో గ్రామ ఉప సర్పంచ్ బాబు, గ్రామపంచాయతీ సెక్రటరీ తిరుపతి, వార్డు సభ్యులు, బాలవికాస్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ రమేష్, డెవలప్మెంట్ ఏజెంట్లు తోగరి రమేష్, మల్లం వెంకటేష్, దుబ్బాసి రమేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పరేడ్ గ్రౌండ్స్ లో జరగబోయే బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయాలి.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి





ఈ నెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే బీజేపీ బహిరంగసభను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ సన్నాహక సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన శేరిలింగంపల్లి నియోజక వర్గం గోపన్ పల్లి లో జరిగింది.ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో 8 వేల కోట్లు అభివృద్ధి పనుల శంఖుస్థాపనలకు శ్రీకారం చుట్టారు. పెట్రోలియం ఉత్పత్తుల టెర్మినల్ ప్రారంభోత్సవం, బి బి నగర్ లో ఎయిమ్స్, కాజీపేట - విజయవాడ 3 వ రైల్వే లైన్, కాజీపేట - పెద్దపల్లి బైపాస్ లైన్ , రాష్ట్రానికి 5 వందే భారత్ ట్రైన్స్ కేటాయింపు తదితర అభివృద్ధి పనులకు ప్రారంభిస్తారు. తెలంగాణ రాష్ట్రానికి భరోసా బీజేపీ పార్టీ అని వారు అన్నారు.పరేడ్ గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభలో మోడీ పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు కావున నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున వేల సంఖ్యలో ప్రజలు పాల్గొని మోడీ సభను జయప్రదం చేయాలని కొరారు.జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ అలె ప్రభాకర్ రాజ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ మోడీ మూడవ సారి ప్రధాని గా గెలిచి తెలంగాణకు వస్తున్న సందర్భంగా మన శేరిలింగంపల్లి నియోజకవర్గ నుండి వేల సంఖ్యలో ప్రజలు పాల్గొనేటట్లు డివిజన్, బూత్ నాయకులు, వివిధ మోర్చా నాయకులు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు , మాజీ ఎమ్మెల్యే మారబోయిన భిక్షపతి యాదవ్, వివిధ డివిజన్ లకి చెందిన కార్యకర్తలు, డివిజన్ బీజేపీ నాయకులు, పదాధికారులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వల్ల అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుంది : ఎమ్మెల్యే జారే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దమ్మపేట మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో కోమాల చెరువులో నిర్వహించిన "రైతు వారోత్సవాలు" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు ఉపాధిహామీ కూలీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉపాధిహామీ పథకం ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు గ్రామీణాభివృద్ధిలో పథకం పాత్రపై వివరించారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఉపాధిహామీ కూలీలు ఆరోగ్యపరంగా జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీలకు మజ్జిగ (బటర్ మిల్క్) పంపిణీ చేసి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక రైతువేదికలో నిర్మాణం పూర్తయి పేద ప్రజలకు అందుబాటులోకి వచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించిన





లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించారు. అర్హులైన పేద కుటుంబాలకు పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరగాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన అర్హులకు చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్ర రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కక్కిరాల రమేష్, టౌన్ అధ్యక్షులు చిన్నంశెట్టి చిట్టిబాబు, చిన్నంశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, మాజీ సర్పంచ్ ఆంగోతు బాలాజీ, చెన్నం శెట్టి గోపి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిఈఈ ఎల్. కృష్ణ, కృష్ణ ఏఈఈ, జి. గోపాల్ రావు ఏఈఈ, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ శభాష్ గూడెంలో బడి బాట కార్యక్రమం



శుక్రవారం రోజున ఎంపీపీఎస్ శభాష్ గూడెం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ మరాఠీ ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.గ్రామంలోని తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం వల్ల విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెందుతారని తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ట్రెయిన్డ్ టీచర్ల వల్ల ఈ మధ్యన ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి ఫలితాలు వస్తున్నాయని,ఈ ఫలితాల వల్ల ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు, అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నుంచి ఉదయం పూట అల్పాహారము,21 వస్తువులతో కూడిన కిట్టు, ఉచిత పుస్తకాలు ఉచిత నోటు బుక్కులు పంపిణీ చేయబడుతున్నాయి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేరబోయిన శ్రీశైలం గారు, ఉపాధ్యాయులు పత్తిపాక మోహన్ బాబు, బండకింది స్వప్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాగులు రాంబాబు మరియు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షత చూపించిన పెత్తం దారులను వెంటనే రిమాండ్ చేయాలి

కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్



సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం అనంత సాగర్ గ్రామం లో గత మూడు రోజుల క్రితం గ్రామంలో పెద్దమ్మ పోచమ్మ దుర్గమ్మ పండుగలు జరిగాయి దుర్గమ్మ గుడిలోకి దళితుల బోనాలు తీసుకువచ్చే క్రమంలో గ్రామానికి చెందిన పెత్తందారులు దళితుల బోనాలను గుడిలోకి రాకుండా అడ్డుకోవడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న కెవిపిఎస్ జిల్లా కమిటీ శుక్రవారం అనంత సాగర్ గ్రామాన్ని సందర్శించి బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. దళితులను గుడిలోకి రాకుండా అడ్డుకున్న వారిని చట్ట ప్రకారం శిక్షించాలని గ్రామాన్ని జిల్లా కలెక్టర్ మరియు కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట గార్లు వెంటనే గ్రామాన్ని సందర్శించి దళితులను అన్ని గ్రామా దేవాలయాలకు ప్రవేశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అలాగే సహపంక్తి భోజనాలు గ్రామంలో ఏర్పాటు చేసి మళ్లీ ఇలాంటి ఘటనలను పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు బాధితులను భయభ్రాంతులకు గురి చేయకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామంలో లేనిపక్షంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు పోట్టోల్ల దాసు, డివిజన్ నాయకులు గీసు మల్లేశం, దుబాయ్ పరుశు రాములు, బలిపురం రాజు, బలంపురం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల లో పరిశుభ్రత పై దృష్టి సారించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గతంలో పాదయాత్ర చేసినప్పుడు రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త మరియు మట్టి కుప్పలను తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని జి.ఎచ్.ఎం.సి అధికారులను ఆదేశించడం జరిగింది. అదే విషయన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, అధికారులతో మాట్లాడి పీజేఆర్ నగర్ కాలనీ లో ఉన్న చెత్త మరియు మట్టిని తొలగించడం జరుగుతుందని వెంకటేష్ గౌడ్ తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల వారీగా అన్ని కాలనీలలోని రోడ్లపై ఉన్న చెత్త మరియు మట్టిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్త మరియు పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలకు తెలియచేసారు. జి.ఎచ్.ఎం.సి సిబ్బంది మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్. భాస్కర్, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఎ మల్లేష్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పెద్ది ఎడిటింగ్ వర్క్ పూర్తి
## 4న విడుదలకు రంగం సిద్ధం

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ డైరెక్టర్ బుచ్చి బాబు సాన కాంబినేషన్‌లో వస్తున్న పెద్ది గురించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర ఎడిటింగ్ వర్క్ పూర్తయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమా అవుట్‌పుట్ చిత్ర బృందం ఎంతో సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జూన్ 4న విడుదల కానున్నప్పటికీ, అంతకంటే ఒకరోజు ముందే అంటే జూన్ 3న భారీ స్థాయిలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఓవర్సీస్‌లో మే 7 రాత్రి నుంచి 'పెద్ది' అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. తాజాగా సినిమా ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా పాల్గొని, పెద్ది గురించి పలు విశేషాలు పంచుకున్నారు. 'పెద్ది'లో 70-80ల మధ్య విజయనగరం బ్యాక్‌డ్రాప్ ఉంటుందన్నారు. పొలం గట్టుపై కూర్చొని క్రికెట్ చూస్తే ఎలాంటి ఫీలింగ్ కలుగుతుందో.. ఈ సినిమా చూసినా అదే ఫీలింగ్ కలుగుతుందన్నారు. మరోవైపు త్వరలోనే దీని ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# అగధ టీజర్ విడుదల

కామాక్షి భాస్కర్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అగధ'. ఎమ్మెస్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. విశ్వంలో ఎన్నో అతీత శక్తులు దాగున్నాయంటూ ప్రారంభమైన ఈ టీజర్ సినిమాపై ఆసక్తి కలిగిస్తోంది. 'అగధ' ముందు ఎవరి ఆటలు సాగవంటూ చెప్పే డైలాగ్ పాత్ర ప్రాధాన్యతను తెలియచేస్తోంది. ప్రతిక్షణం ప్రేక్షకుడికి ఉత్కంఠ కలిగించాలన్నదే తన ప్రయత్నమని డైరెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విజువల్ ఎఫెక్ట్స్, గెటప్స్, ఆ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ , భయం గొలిపే లొకేషన్లు, విచిత్రమైన ఎక్స్‌ప్రెషన్స్ , మధ్య మధ్యలో ఆసక్తి రేకెత్తించే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. 'ఆ వీడియోలో నువ్వు ఏం చూసావమ్మా' అని అడిగితే, ఒక అమ్మాయి భయంతో వణికిపోతూ 'అగ్... అగ్... అగధ' అని చెప్పడంతో 'అగధ' అంటే ఎవరు అనే ఆసక్తి కలుగుతుంది. 'అగధ' వచ్చేసిందమ్మా. 'అగధ' ముందు ఎవ్వరి ఆటలు సాగవు. రా... 'అగధా? రా'అంటూ వినిపించే డైలాగ్స్ తో టీజర్ తాలూకు ఉత్కంఠ పీక్ లెవెల్ కి చేరినట్టుగా అనిపిస్తుంది. త్వరలో ట్రైలర్ ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.




# ఓటిటిలోకి తిమ్మరాజుపల్లి టీవీ

హీరో కిరణ్ అబ్బవరం నిర్మించిన చిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై అందరికీ బాల్యంలోని జ్ఞాపకాలను గుర్తుచేసింది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చేందుకు సిద్ధమైంది. మే 15 నుంచి ఆహా వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని అధికారికంగా తెలుపుతూ ఆహా పోస్టర్ విడుదల చేసింది. కొత్త నటీనటులను పరిచయం చేస్తూ వి.మునిరాజ్ ఈ సినిమాను తెరకెక్కించారు. టీవీలు అప్పుడప్పుడే ఊళ్లలోకి ప్రవేశిస్తున్న 90వ దశకం. తిమ్మరాజుపల్లి అనే పల్లెటూళ్లో జరిగే కథ ఇది. శివరాత్రి వచ్చిందంటే ఊరి వాళ్లంతా కలిసికట్టుగా చందాలేసుకుని పండగ ఘనంగా జరిపించడం.. ఆ సాయంత్రం అ÷-దదెకి తెచ్చుకున్న టీవీలో కొత్త సినిమాలు చూసి ఆనందించడం పరిపాటి. అలాంటి ఊళ్లోకి తొలిసారి సొంతంగా ఓ టీవీ కొనుక్కుని తెచ్చుకుంటాడు రాజప్ప (ప్రదీప్ కొటె). ఆ ఊళ్లో చిల్లర దొంగతనాలు చేస్తూ గడిపేసే సతీష్ (సాయితేజ్) కూడా టీవీ చూడటానికని వచ్చి.. రాజప్ప చెల్లి శారద (వేద జలంధర్)తో ప్రేమాయణం సాగిస్తుంటాడు. ఓసారి ఈ ప్రేమ విషయం రాజప్పకి తెలియడంతో పెద్ద గొడవ జరుగుతుంది. సతీష్‌ని తీవ్రంగా అవమానించడంతో.. 'ఏ టీవీని చూసైతే విర్రవీగుతున్నావో దాన్ని లేకుండా చేస్తాన'ని సవాల్ విసురుతాడు. సరిగ్గా అదేరోజు రాత్రి రాజప్ప ఇంట్లో టీవీ దొంగతనం జరగడంతో ఆ నింద సతీష్‌పై పడుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అన్నది మిగిలిన కథ.






# కార్తీతో మ్యాడ్ డైరెక్టర్ మూవీ

తమిళ స్టార్ హీరో కార్తీ, టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే విషయం తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైనట్లు తెలుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమంతో అధికారికంగా పట్టాలెక్కింది. టాలీవుడ్‌లో 'మ్యాడ్' ,'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఇప్పుడు హీరో కార్తీతో ఒక భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను ఎ÷-లాన్ చేశారు. ఈ సినిమాలో కార్తీ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించబోతుంది. నేడు హైదరాబాద్‌లో జరిగిన ముహూర్తపు వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులు మరియు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నట్లు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్, కళ్యాణ్ శంకర్ మార్క్ హ్యూమర్ తోడవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.



# శంబాల డైరెక్టర్‌తో సందీప్ కిషన్ మూవీ

టాలెంటెడ్ నటుడు సందీప్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. సందీప్ కెరీర్‌లో 33వ చిత్రంగా అత్యంత భారీ స్థాయిలో రూపొందనున్న కొత్త ప్రాజెక్ట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇటీవల 'శంబాల' చిత్రంతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నాడు. ఇదొక సోషియో-ఫాంటసీ, మైథాలజికల్ అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కనుంది. 'మౌనంగా జన్మించాడు.. కాలాలను జయించేందుకు సిద్ధమయ్యాడు' అనే అర్థం వచ్చేలా విడుదల చేసిన ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఈ పోస్టర్‌లో సింహం ఒక చిన్నారిని చూస్తూ గంభీరంగా కనిపిస్తుండగా, మధ్యలో ఉన్న కత్తి సినిమా నేపథ్యాన్ని ప్రతిబింబిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి ఈ పాన్-ఇండియా చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో కూడా ఈ సినిమా విడుదల కానుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం, ఈ ఏడాది ఆగస్టు నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది.

# పాట వివాదం.. క్షమాపణ చెప్పిన నోరా ఫతేహి

'కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాట వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే.. జాతీయ మహిళా కమిషన్ ఎదుట గురువారం హాజరైన నటి నోరా ఫతేహి క్షమాపణ చెప్పారు. ఎవరినీ బాధపెట్టాలనే ఉద్దేశం తనకు లేదని, అయినా నటిగా బాధ్యతగా ఉండాలన్న విషయాన్ని గుర్తుచేసుకున్నారు. దిద్దుబాటు చర్యగా పలువురు అనాథ బాలికల చదువుకు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు.
ఈ వివాదానికి సంబంధించి బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ జాతీయ మహిళా కమిషన్‌కు లిఖిత పూర్వక క్షమాపణను ఇప్పటికే సమర్పించిన సంగతి తెలిసిందే. సామాజిక సంక్షేమం, మహిళా సాధికారిత దిశగా చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా, దిద్దుబాటు చర్యగా 50మంది ఆదివాసీ బాలికల విద్యకు ఆర్థిక సహాయం అందిస్తానని సంజయ్ దత్ హామీ ఇచ్చినట్లు ఎన్‌సీడబ్ల్యూ ఇటీవల ఓ ప్రకటనలో తెలిపింది. ఈ చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్ కంపెనీ ప్రతినిధులు గౌతమ్ కె.ఎం, సుప్రీత్, గీత రచయిత రకీబ్ ఆలం, చిత్ర దర్శకుడు కిరణ్ కుమార్ అలియాస్ ప్రేమ్‌తో పాటు ఈ పాటకు సంబంధించిన ఇతర వ్యక్తులు కమిషన్ ముందు హాజరై, క్షమాపణలు తెలిపారు.
ధ్రువ సర్జా హీరోగా తెరకెక్కిన ఈ సినిమా ఏప్రిల్‌లో బాక్సాఫీసు ముందుకొచ్చింది. మూవీ రిలీజ్‌కు ముందే పాట వివాదంలో చిక్కుకుంది. ఈ పాటలో సంజయ్ దత్, నోరా ఫతేహి నటించడం గమనార్హం.



Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149